క్లుప్తంగా

పాఠశాలకు కంప్యూటర్ వితరణ



కంప్యూటర్‌ను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కంచిలి: కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-01 బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల సౌకర్యార్థం కంప్యూటర్‌ను ప్రధానోపాధ్యాయుడు సీతారాంనాయుడుకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సంతోష్, శ్రీను, సోమేష్, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా అభయం ఫుడ్ బ్యాంక్ వార్షికోత్సవం



కార్యక్రమంలో సంఘం సభ్యులు

టెక్కలి: పట్టణానికి చెందిన అభయం ఫుడ్ బ్యాంకు స్థాపించి ఏడాది గడచిన సందర్భంగా మంగళవారం ఘనంగా వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో పలువురు పేదలకు అన్నదానం చేశారు. అలాగే ఇటీవల నిర్వహించిన రక్తదాన శిబిరానికి హాజరు కాని కొంత మంది దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు డి.శ్రీనివాస్, ఎల్.కామేశ్వరరావు, శ్రీనివాస్ బెహర, ఎస్.సింహాచలం, పి.రమేష్, మున్నా, జగదీష్ పారిడా పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు



విద్యార్థులకు ప్రోత్సహకాలు అందజేస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: విద్యార్థులు ఉన్నత భవిష్యత్ వైపు అడుగులు వేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివారావు అన్నారు. గోవిందపురం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి పరీక్షల్లో 500 మార్కులకు పైగా సాధించిన ఆరుగురు విద్యార్థులకు ఐదు వేల రూపాయల చొప్పున ప్రోత్సాహక బహుమతులను మంగళవారం అందజేశారు. సర్పంచ్ పాలిన రమ్య, పాలిన చిరంజీవి, జెడ్పీ వైస్ చైర్మన్ పాలిన శ్రావణి సహకారంతో నగదును అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు పాలిన ఉమామహేశ్వరరావు, హెచ్‌ఎం హరిబాబు, జి.లక్ష్మణరావు ఉన్నారు.

అలరించిన చిన్నారుల వయోలిన్ కచేరి



కచేరీ నిర్వహిస్తున్న వరుణ్‌సాయి, అక్కరాయి

కవిటి: జగతిలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న ఆరాధన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం చిన్నారులచే ప్రదర్శించబడిన యుగళం వయోలీన్ కచేరీ ప్రేక్షకులను రంజింపజేసింది. శిలగాం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన చెన్నూరు వరుణ్‌సాయి, లహరి (అక్కరాయి)ల ద్వయం వయోలీన్‌తో, శ్రీకాకుళం రాజరాజేశ్వరీపీఠం వర్ధమాన మృదంగ కళాకారుడు సుసరాపు కుమార విఘ్నేష్ శర్మలచే ప్రదర్శించిన కచేరి సంగీత ప్రియులతో పాటు పెద్దల ప్రశంసలు అందుకుంది. అనంతరం సుసరాపు లక్ష్మీగణపతి శర్మ దంపతులను స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్, రిటైర్డ్ ఎంఈవో పూడి బాలయ్య తదితరులు ఘనంగా సన్మానించారు.

చిన్నారికి సాయం



సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

కంచిలి: మఠం సరియాపల్లి గ్రామానికి చెందిన రెండేళ్ల చిన్నారి గిన్ని నైమిహ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోంది. చిన్నారి వైద్య ఖర్చుల కోసం సోంపేటకు చెందిన సంస్కార భారతి జూనియర్ కళాశాల 2002-04 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పది వేల రూపాయలను సేకరించారు. ఈ మొత్తాన్ని బాలిక కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. పూర్వ విద్యార్థులు ఎ.అశ్విన్, పైల వెంకటరావు, జామి తిరుమల ఉన్నారు.

నేడు వాహనాల వేలం

టెక్కలి రూరల్: వివిధ ఎస్‌ఈబీ కేసుల్లో పట్టుకున్న పలు వాహనాలను బుధవారం టెక్కలి పోలీస్ స్టేషన్ అవరణలో వేలం వేయనున్నట్లు టెక్కలి ఎస్‌ఐ రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక కారు, ఐదు ద్విచక్ర వాహనాలకు నిర్వహించే వేలంలో ఆసక్తి ఉన్న వారు పాల్గొనాలని సూచించారు.

వినువీధుల్లో త్రివర్ణం రెపరెపలు

వినువీధుల్లో త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడింది. 77వ సాతంత్ర్య వేడుకలు ఊరూరా మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ పతాకాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం వీరమరణం పొందిన వారిని స్మరించుకున్నారు. వారి త్యాగాలను మరువలేమని కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను..మిఠాయిలను పంచిపెట్టారు. పిల్లలు దేశ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. మందస మండలం హరిపురంలో 500 మీటర్ల భారీ జాతీయ జెండాతో హరఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. టెక్కలి, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో జరిగిన వేడకల్లో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు నారాయణమ్మ



టెక్కలి: ఎంపీడీవో కార్యాలయం లో జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి



కాశీబుగ్గ: పలాసలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న సీదిరి అప్పలరాజు సతీమణి శ్రీదేవి



ఇచ్ఛాపురం రూరల్: ఆకట్టుకుంటున్న మండపల్లి తోటూరు సత్యసాయి విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు



కవిటి:లండారిపుట్టుగ సచివాలయంలో జెండా ఎగరేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



కాశీబుగ్గ: మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ బళ్ల గిరిబాబు



నందిగాంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి



కంచిలి: మండల పరిషత్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి



మందస: తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ కె.విజయలక్ష్మి



కవిటి మండల కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కడియాల పద్మ



సంతబొమ్మాళి: మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి



సోంపేట కోర్టుల సముదాయంలో పతాకావిష్కరణ చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు



కాశీబుగ్గ: జెండాకు గౌరవ వందనం చేస్తున్న డీఎస్పీ నాగేశ్వరరెడ్డి



కాశీబుగ్గ: పలాస కోర్టులో జెండా ఎగురువేస్తున్న ఎస్‌హెచ్‌ఆర్ మల్లా



టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జెండాను ఎగురవేస్తున్న పరిపాలనాధికారి బి.రాజామోహన్



సోంపేట: మండల పరిషత్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్



వజ్రపుకొత్తూరు: అమలపాడులో దేశనాయకుల వేషధారణలతో చిన్నారులు



మందస: హరిపురంలో 500 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థుల తిరంగా ర్యాలీ



ఇచ్ఛాపురం: జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జెండాకు వందనం చేస్తున్న జడ్జి పరీక్షకుమార్



వజ్రపుకొత్తూరు: తహసీల్దార్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు, నాయకులు



ఇచ్ఛాపురం: మున్సిపల్ కార్యాలయం వద్ద గౌరవ వందనం చేస్తున్న చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి



టెక్కలి కోర్టు సముదాయంలో జెండాను ఎగురవేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్‌ఆర్ తేజ్ చక్రవర్తి



వజ్రపుకొత్తూరు రూరల్: సీతాపురం పాఠశాలలో జెండాకు వందనం చేస్తున్న ఉపాధ్యాయులు



సోంపేట: పాలవలసలో 630 అడుగుల జాతీయ పతాకంతో విద్యార్థుల ర్యాలీ



కోటబొమ్మాళి: మండల పరిషత్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపీపీ రోణంకి ఉమ, జెడ్పీటీసీ సభ్యుడు డి.వెంకటరమణారావు



సోంపేట బాలికోన్నత పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద

● ఔదార్యం



పిల్లలకు బిస్కెట్లు పంచుతున్న డీఎస్పీ నాగేశ్వరరెడ్డి



జెండాలు పంచుతున్న వ్యాపారి

కాశీబుగ్గ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో పలువురు ఔదార్యం చూపించారు. లయన్స్‌క్లబ్ సంస్థవారు నిరుపేద విద్యార్థులకు రూ. 9 వేలు నగదు వితరణ చేశారు. బొడ్డపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు కిక్కర ఢిల్లీశ్వరరావు పది వేల రూపాయలను అందించారు. కాశీబుగ్గ డీఎస్పీ నాగేశ్వరరెడ్డి విద్యార్థులకు మిఠాయిలు తినిపించారు. పలాసకు చెందిన ఇద్దరు వ్యాపారులు ఉదయం ఆరు నుంచి 11 గంటల వరకు జాతీయ జెండాలను ఉచితంగా విద్యార్థులు, యువకులకు పంచిపెట్టగా.. మరో వ్యాపారి వాహనాలకు జెండా స్టిక్కర్లను అతికించి దేశభక్తిని చాటుకున్నారు.

ఇంటి వద్దకే సంక్షేమం



సంక్షేమాన్ని వివరిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

- వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి
- తిర్లంగిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

టెక్కలి: అర్హత కలిగిన లబ్ధిదారుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేరువ చేస్తోందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. తిర్లంగి గ్రామంలో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా ఆమెకు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాణితో పాటు ఆమె కుమార్తె హైందవి తదితరులు ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరిస్తూ నవరత్న పథకాల లబ్ధిని తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి తక్షణమే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి వాణి సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎస్.రాఘవరావు, ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సర్పంచ్ సనపల మౌనిజ, ఎంపీటీసీ సభ్యురాలు బి.దేవయాని, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎస్.సత్యం, స్థానిక నాయకులు ఎస్.కృష్ణ, బి.రాజేష్, బి.బలుసాకు, బి.ఉదయ్, బి.లక్ష్మీపతి, బి.విశ్వనాథం, ఎస్.ధర్మారావు, టి.జగ్గారావు, బి.కర్మవీరుడు జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, సర్పంచ్‌లు జి.మోహన్‌రెడ్డి, కె.కామేష్, బి.రాకేష్ పాల్గొన్నారు.

అధికారులకు ఐటీడీఏ అవార్డుల ప్రదానం

మందస: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా మండలానికి చెందిన పలువురు అధికారులు అవార్డులు అందుకున్నారు. సీతంపేట ఐటీడీఏలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పీఓ కల్పనాకుమారి చేతుల మీదుగా తహసీల్దార్ బడే పాపారావు, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ గార రామ్మోహనరావు, మందస పశు వైద్యాధికారి డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బి.మంగమ్మ, పి.జయలక్ష్మి, సాబకోట సచివాలయం హార్టికల్చర్ అసిస్టెంట్ మేడిమి శంకరరావు అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు.



ఐటీడీఏ పీవో కల్పనాకుమారి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న అధికారులు

డిజిటల్ చెల్లింపులతో మేలు

మందస: డిజిటల్ చెల్లింపులతో మేలు జరుగుతుందని ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీ కొర్లాని ఆదినారాయణ, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు అన్నారు. మందసలో డిజిటల్ లావాదేవీలను మంగళవారం ప్రారంభించారు. మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా ఆన్‌లైన్‌లోనే చెల్లింపులు జరుగుతాయన్నారు. ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు, శిస్తులు చెల్లించుకోవడానికి అవకాశం ఉండడంతో ప్రజలకు ఉపయోగం కలుగుతుందన్నారు. మందస సర్పంచ్ చెరుకుపల్లి యల్లమ్మ, పంచాయతీరాజ్ విస్తరణాధికారి కె.జయప్రకాశ్, బాలిగాం పీఏసీఎస్ చైర్మన్ సాత్ర ఢిల్లేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు సీహెచ్ లక్ష్మణమూర్తి, సవర బాలకృష్ణ, మందస ఇన్‌చార్జి ఈఓ బమ్మిడి నవీన్‌కుమార్ ఉన్నారు.

కోటబొమ్మాళి: డిజిటల్ లావాదేవీలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రోణంకి ఉమ అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో కోటబొమ్మాళి సచివాలయానికి సంబంధించి క్యాస్‌లెస్ పేమెంట్ విధానాన్ని ప్రారంభించి మాట్లాడారు. జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఆర్.మల్లయ్య, ఎంపీటీసీ సభ్యులు పంకు రామం, ఎస్.మధు పాల్గొన్నారు.

సోంపేట: బారువ మేజర్ పంచాయతీ పరిధిలో నగదు రహిత లావాదేవీలకు ప్రజలు సహకరించాలని ఈఓపీఆర్డీ టి.వాసుదేవ్, సర్పంచ్ యర్ర రజనీ అన్నారు. బారువ మేజర్ పంచాయతీలో ఇంటిపన్నులు వసూలు క్యూఆర్ కోడ్ ద్వారా సర్పంచ్ ప్రారంభించారు. వైస్ ఎంపీపీ గురాల శ్రీను, ఉప సర్పంచ్ పి.రాజేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పద్మావతి, సునీత పాల్గొన్నారు.



మందస: డిజిటల్ లావాదేవీలను ప్రారంభిస్తున్న దృశ్యం

జేసీఎస్ కన్వీనర్ల బీమా నమోదు శిబిరం రేపు

కంచిలి: ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీకి చెందిన జేసీఎస్ కన్వీనర్ల బీమా నమోదు శిబిరాన్ని కంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రాంగణంలో ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ కన్వీనర్లు పుట్టిన తేదీ వివరాలతో ఉన్న గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ, ఒక పాస్‌పోర్టు సైజ్ ఫొటో, నామినీ ఫొటో తీసుకొని హాజరు కావాలని సూచించారు.

మైనర్‌పై లైంగిక దాడి!

కవిటి: నెలవంక పంచాయతీలో మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన 60 ఏళ్ల వ్యక్తి లైంగిక దాడికి పాల్పడినట్లు కవిటి పోలీసులకు ఫిర్యాదు అందింది. బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో విషయం వెలుగు చూసింది. దీంతో మంగళవారం మఫ్టీలో పోలీసులు నెలవంక గ్రామానికి వెళ్లి అందిన ఫిర్యాదుపై దర్యాప్తు చేసినట్లు సమాచారం.

యాచకులకు గొడుగులు అందజేత

టెక్కలి: కాశీ విశ్వనాథ టీజీ యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పలువురు యాచకులు, వృద్ధులకు ఉచితంగా గొడుగులు అందజేశారు. వీధుల్లో భిక్షాటన చేసుకునే వారు, ఎటువంటి ఆదరణ లేని వృద్ధులకు ఎండ, వానకు రక్షణగా ఉండే విధంగా గొడుగులు పంపిణీ చేసినట్లు సంఘం అధ్యక్షుడు బి.హరినాథ్‌రెడ్డి తెలిపారు.



యాచకులకు గొడుగులు అందజేస్తున్న దృశ్యం